క్లుప్తంగా

డబుల్‌రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



రోడ్డు పనులు పరిశీలిస్తున్న పీఆర్ డీఈ మంగులాల్

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుంచి మహాత్మాగాంధీ సెంటర్ వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం పీఆర్ డీఈ మంగులాల్ పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఆయన వెంట ఏఈలు సుధాకర్, సునిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయకోడె నగేష్, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మునిపంపులలో వైద్యశిబిరం

రామన్నపేట : మునిపంపుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో స్వస్తీనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక వైద్యశిబికరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్ కల్యాణ్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అలివేలు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నవీన, చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ పి.శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారిణి శ్రీవాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో స్త్రీలు, పిల్లలు, కంటి, జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్‌లతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలని వినతి

చౌటుప్పల్ : చేనేత రుణమాఫీని అమలు చేయాలని కోరుతూ చేనేత జన సమాఖ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ వీరాభాయికి వినతిపత్రం అందజేశారు. రుణాలు పొందిన కార్మికులు బ్యాంకర్ల నుంచి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేక మానసికంగా ఇబ్బందులకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నాటి జనార్దన్, చంద్రశేఖర్, వైకుంఠం, సంగమేశ్వర్, రమేష్ ఉన్నారు.

మహిళలందరికీ బతుకమ్మ చీరలు ఇవ్వాలి

మోత్కూరు : మహిళా సంఘాలతో సంబంధం లేకుండా రేషన్ కార్డు కలిగి పద్దెనిమిది సంవత్సరాలు నిండిన నిరుపేద మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కొంపెల్లి ముత్తమ్మ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళా సంఘాల సభ్యులకే బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం సరికాదన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చొడబోయిన కనకయ్య, రవి, ప్రవీణ్, బొడ్డు ఆంజనేయులు, శ్రీనివాస్ జానమ్మ పాల్గొన్నారు.

కుక్కల ఆస్పత్రిని ఎత్తివేయాలి

భువనగిరి టౌన్ : మండలంలోని హనుమాపురంలో గల కుక్కల ఆస్పత్రిని ఎత్తివేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నరసింహ , హనుమగంటి సత్యనారాయణ, నాగపురి కష్ట, పన్నాల అనంతరెడ్డి ,ఎడ్ల నారాయణరెడ్డి ఎర్రబోయిన నర్సింగరావు , తోటకూరి వెంకటేశు ,గజ్జి నరేష్ ,దయ్యాల మల్లేష్, ఎర్రబోయిన కిష్టయ్య పాల్గొన్నారు.

మడిగెలు నిర్మించాలని వినతి

భువనగిరి పట్టణంలో ప్రధాన రహదారికి ఇరు వైపులా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తున్న చిరు వ్యాపారులకు శాశ్వతంగా మడిగె లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ షరీఫ్ సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

వలిగొండ : ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదైందని ఎస్సై యుగందర్ సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన కొల్లోజు ప్రేమ్ 2024 సంవత్సరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని మండలంలోని గురునాథ్ పల్లికి చెందిన బాసాని నర్సింహ వద్ద రూ. 50 వేలు తీసుకున్నాడు. ఇటీవల ఓ కంపెనీలో ఉద్యోగం వచ్చినట్లుగా ధ్రువ పత్రాలు ఇచ్చాడు. బాధితుడు అక్కడికి వెళ్లగా అక్కడ కంపెనీ లేకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అడుగడుగునా గుంతలే..

- గుండ్లెగూడెం – పెంబర్తి రైల్వేగేటు వరకు పూర్తిగా ధ్వంసమైన రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు



గుండ్లెగూడెం - పటేల్‌గూడెం మధ్యలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

ఆలేరురూరల్ : మండలం గుండ్లెగూడెం, శివలాల్ తండా, పటేల్‌గుడెం, శ్రీనివాస్‌పురం, పెంబర్తి రైల్వే గేటు వరకు గల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టక పోవడంతో ఈ రోడ్డుపై అడుగు లోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఆలేరుకు వెళ్లాలన్నా.. అటు జనగాంకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని పలువురు వాపోతున్నారు. దీంతో ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించేందుకు వాహనదారులు జంకుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



ఆలేరుకు వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గంలోనే వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి సమయంలో ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటనే భయమేస్తుంది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు, పాలకులకు వినతిపత్రాలు అందజేసిన ఎవరూ పట్టించుకోవ డం లేదు.

– బండ జహంగీర్, పటేల్‌గూడెం, ఆలేరు

మరమ్మతులు చేపట్టాలి



నిత్యం ఈ మార్గంలో ఆటో నడిపిస్తాను. గుంతల రోడ్డుపై ఆటో నడపడం కష్టంగా ఉంది. ప్రయాణికులతో వెళ్లే సమయంలో భయ పడుకుంటూ ఆటో నడపాల్సి వస్తోంది. గుంతల రోడ్డు కారణంగా ఆటో త్వరగా రిపేరుకు వస్తోంది. గుంతల రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వేడుకున్న ఎవరూ పట్టించుకోవడం లేదు.

– దండు నరసింహ, శ్రీనివాస్‌పురం, ఆలేరు

ప్రతిపాదనలు పంపించాం

గుండ్లెగూడెం నుంచి శ్రీనివాస్‌పురం పెంబర్తి రైల్వేగేటు వరకు రోడ్డు మొత్తం ధ్వంసమైన మాట వాస్తవమే. సుమారు 5.8 కిలోమీటర్ల మేర బీటీ నిర్మాణం కోసం రూ. 4 కోట్ల వరకు ఎస్టీమేషన్ వేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావాల్సి ఉంది.

– కరుణాకర్, ఆర్‌అండ్‌బీ ఏఈ, ఆలేరు


వయోవృద్ధుల సంక్షేమానికి కృషిచేస్తా



మాట్లాడుతున్న ఏళ్ల బుచ్చిరెడ్డి

రామన్నపేట : వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తానని ఏబీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, 2007 సంక్షేమ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధుల కాలక్షేపానికి గ్రామంలో వార్తాపత్రికలు, ఆట వస్తువులు అందుబాటులో ఉంచుతానన్నారు. టాస్కా రాష్ట్రకార్యదర్శి రాపోలు నర్సయ్య, జిల్లాఅధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్‌రాజు మాట్లాడుతూ వయోవృద్ధులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలలన్నారు. మండల అధ్యక్షుడు జెల్ల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లికార్జున దేవాలయ చైర్మెన్ ఏళ్ల నాగమణిరెడ్డి, ఝిర్రగుంట వెంకటేశం, కూనూరు సుదర్శన్, మిర్యాల భాస్కర్, జెల్ల శ్రీరాములు, దంతూరి యాదగిరి, బందారపు అంజయ్య, పున్న వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముందే పగుళ్లు



పగుళ్లు పట్టిన ఆస్పత్రి భవన గోడలు

బీబీనగర్ : మండల కేంద్రంలో రూ.1.50కోట్లతో వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రారంభం కాకముందే గోడలు పగుళ్లు పడుతున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకపోవడంతోనే గోడలు పగుళ్లు పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పగుళ్లను కప్పి పుచ్చేందుకు పెయింటింగ్‌లతో పైపై మెరుగులు దిద్దుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. భవన నిర్మాణ పనులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

చేయూత పింఛన్లు పెంచాలని ధర్నా



పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : చేయూత పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోసోమవారం జూలూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పంచాయతీకార్యదర్శి ఎండీ రఫీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బస్వయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఇన్‌చార్జ్ మల్యాల మధు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నిరకాల ఫించన్లు పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు యాకరి నర్సింగ్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు మూటపురం రాములు, నాయకులు కోతులారం యాదగిరి, సాయికృష్ణ, సంజీవ, అండాలు, మహేశ్, శాపాక భిక్షపతి, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం తగదు

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామంలో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకల విషయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు తప్పుచేస్తే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, గరిసె రవి, వంగాల అశోక్ గౌడ్, బత్తిని సహదేవ, ఉద్దగిరి భాస్కర్, లింగయ్య, దైవాధీనం, తుమ్మల శ్రీనివాస్, రేగు శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి, జక్క జంగారెడ్డి, కొండూరు సాయి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : భువనగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వకుండా రూ. 8,500 ఇస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్న కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలని సోమవారం బస్టాండ్ ఆవరణలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కవిత, బుచ్చమ్మ, నరసమ్మ, ధనమ్మ ఉన్నారు.

కుక్కల బెడదను అరికట్టాలి

ఆలేరురూరల్ : మండలంలోని శాయిగుడెంలో కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ పలువురు గ్రామస్తులు సోమవారం పంచాయతీ కార్యదర్శి పి.ప్రత్యూషకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు బైరి మహేందర్ గౌడ్ , బిజనీ ఐలయ్య, మైల లక్ష్మయ్య, నరసింహ, ఎస్.కృష్ణ, కొండ రమేష్, గంగదారి సుదీర్‌కుమార్, ఎస్.రమేష్, గ్యార సురేష్, సీఎచ్.నగేష్, సురేష్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను వేధిస్తున్న అధికారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : ఉద్యోగులను వేధిస్తున్న జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు ఉద్యోగ సంఘాల నాయకులు సోమవారం డీఎస్‌సీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు భగత్ కు వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు భగత్, ప్రధాన కార్యదర్శి ఖదీర్, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు మాటూరు అశోక్, వెంకట కృష్ణారెడ్డి, వెంకట రాజు, శైలజ, కె.ఆనంద్, బి.సోనీ జి.ప్రసన్న, రమాదేవి, విశ్వనాథం, అశోక్, నాగ సైదులు, ఇంద్ర, జగదీష్, ఉప్పు సత్యనారాయణ, విజయవర్ధన్, సూపరింటెండెంట్ జ్యోతిర్మయి తదితరులు ఉన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

రాజాపేట :కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్రారం గ్రామానికి చెందిన పాండవుల లక్ష్మణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చల్లూరు గ్రామానికి చెందిన బత్తిని సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులుగా భీమగాని గోపాల్ గౌడ్, గుండగోని శ్రీను గౌడ్, టొంకెన పాండు, జెల్ల రమేష్, కోశాధికారిగా తండ రాజు, బూర్గు శ్రీను, కొక్కొండ సిద్దులు, సహాయ కార్యదర్శులుగా రంగ నరేష్, బొమ్మగాని నర్సింహులు, నీల నాగేష్, నంగునూరి వెంకటేశ్ ఎన్నికయ్యారు.

కుమ్మరి సంఘం కమిటీ..

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక, శారాజీపేట గ్రామాల్లో కుమ్మరి సంఘం గ్రామశాఖ నూతన కమిటీలను మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కొలనుపాక గ్రామశాఖ అధ్యక్షుడిగా తేరాల బాల శంకర్, ఉపాధ్యక్షుడిగా తేరాల సోములు, ప్రధాన కార్యదర్శి తేరాల శంకర్, శారాజీపేట గ్రామశాఖ అధ్యక్షుడిగా శనిగరం రవీందర్, గౌరవ అధ్యక్షుడిగా నడికుడి రామ్ సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, కోశాధికారిగా బాబు ఎన్నికయ్యారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

చౌటుప్పల్ రూరల్: రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఇండియన్ అయిల్ టర్మినల్ ఎదుట జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఓసి ట్యాంకర్ నడుపుతున్న డ్రైవర్ కరీం హైదరాబాద్ వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు వెళ్తున్న ఓ బైక్ అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కరీం గాయపడగా చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బైక్ నడుపుతున్న నల్లగొండ పట్టణానికి చెందిన వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుసుమ ఉపేందర్‌రెడ్డి తెలిపారు.

దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జిల్లావ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారిని నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భవానీ మాలలు ధరించారు. పలు మండపాల వద్ద కుంకుమార్చన పూజలు చేశారు. మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : సావర్కర్ చౌరస్తా వద్ద నెలకొల్పిన అమ్మవారి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు



రాజాపేటలో..



బొమ్మలరామారంలో..



భూదాన్‌పోచంపల్లిలో..



మోత్కూరు : పూజలో పాల్గొన్న భవాని మాలధారులు



అడ్డగూడూరు : కోదండరామస్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : దుర్గాదేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు



భూదాన్‌పోచంపల్లి : అమ్మవారి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న దుర్గా కమిటీ సభ్యులు, భక్తులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వర స్వామి దేవాలయంలో..



ఆలేరు : దుర్గాదేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్, భక్తులు



వలిగొండలో..



చౌటుప్పల్ రూరల్ : దండుమల్కాపురంలో..

భీమనపల్లిలో తాగునీటికి తిప్పలు

- నాలుగు రోజులుగా పనిచేయని వాటర్‌ప్లాంట్
- మరమ్మతులు చేయించడంలో జాప్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



ఆటోల వద్ద తాగునీటిని కొనుగోలు చేస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూసీ పరివాహక ప్రాంతం కావడంతో గ్రామ పంచాయతీ ద్వారా నివాస గృహాలకు సరఫరా చేసే నీరు తాగడానికి వీలుండదు. గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌తో ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. 4 రోజులుగా వాటర్‌ప్లాంట్ పనిచేయకపోయడం లేదు. దీంతో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాను. యువకులు బైక్‌లపై మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదర్‌పూర్, పోచంపల్లి, కనుముకుల గ్రామాలకు వెళ్లి తాగునీటిని క్యాన్లలో తెచ్చుకుంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లలేని వృద్ధులు, మహిళలు గ్రామానికి వచ్చిపోయే ఆటోల వద్ద 20లీటర్ల క్యాన్‌కు రూ.15వేలు చెల్లించి తాగునీటిని కొనుక్కొంటున్నారు. అయితే ఆటోలు కూడా ఉదయం వేళ మాత్రమే గ్రామానికి వస్తున్నాయి. ఆ సమయంలో అందుబాటులో లేని వారు తాగునీటి కోసం అరిగోస పడుతున్నారు. అధికారులు స్పందించి వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు బాగు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి, భీమనపల్లి, జూలూరు, పెద్దగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నాణ్యమైన ఐఎస్ఐ గుర్తింపు కల్గిన కరెంట్‌వైర్లను వాడాలన్నారు. కోతుల వల్ల దుర్గాదేవి వద్ద ఏర్పాటు చేసే దీపం వలన అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఉదయం, రాత్రివేళల్లో నిర్వాహకులు కాపలా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది శ్రీను, షరీఫ్, కె. వెంకటేశ్ పలువురు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ ఉత్సవాలు



బతుకమ్మ ఆడుతున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది

భువనగిరి: భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో సోమవారం జిల్లా విద్యాశాఖ, యువజన సర్వీసులు, కార్మిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకలో కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి

రామన్నపేట : పిల్లల చదువుపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలిలని రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రముఖి జగదీష్ అన్నారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలు ఇంటి వద్ద చదువుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. పిల్లల ప్రవర్తనపై పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. సమావేశంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిడుగు పడి ఆవు మృతి

యాదగిరిగుట్ట రూరల్: పిడుగు పడి ఆవు మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామంలోని దేవానాయక్ మఠ్రి ఆలయం సమీపంలో రైతు భీమానాయక్ పశువులను కట్టేసి ఉంచాడు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పిడుగు పడడంతో పాకలోని జెర్సీ ఆవు అక్కడికక్కడే మృతి చెందింది.